## పని ఒత్తిడితో గుండెజబ్బుల ముప్పు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: ఉద్యోగంలో తీవ్ర పని ఒత్తిడి ఎంతమాత్రమూ మంచిది కాదని, పురుషుల్లో గుండె జబ్బుల బారినపడే ముప్పు 103 శాతం పెంచుతుందని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. కేవలం గుండె జబ్బులే కాదు వివిధ రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఊబకాయం, స్ట్రోక్‌బారిన పడే ప్రమాదముందని పరిశోధకులు తెలిపారు. గుండె రక్తనాళాల్లో సమస్యలు ఏర్పడతాయని సర్వే పేర్కొన్నది. సైంటిస్టులు 18 ఏండ్లపాటు (2000 నుంచి 2018 వరకు) 6,465 మంది వైట్ కాలర్ ఉద్యోగులపై పరిశోధన జరిపి పై విషయాల్ని వెల్లడించారు.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండరు నోటీసు నం. 93 to 95-DRM-W-HYB**
**తేది: 17.10.2023**

దిగువ పనుల కొరకు 13-11-2023న 15.00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్/ వర్క్స్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు **ఇ-ప్రొక్యూర్‌మెంట్** ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

**1. టెండరు నం.** 93-DRM-W-HYB **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: సికింద్రాబాద్- డోన్ సెక్షన్ (UP, DN & SL): 1) PQRS/ TRT/మాన్యువల్ విధానం ద్వారా 28.898km పొడవు కొరకు పూర్తి ట్రాక్ రెన్యువల్- CTR (ప్రైమరీ) (SC-km 1.00-9.20 & 10.60-15.18 నుండి FM DN లైన్, SL లైన్ 120.80-125.00, 126.00-134.50 & 134.75-138.168), 2) 3.35km పొడవు కొరకు పూర్తి ట్రాక్ రెన్యువల్-CTR (ప్రైమరీ) (SC-FM UP లైన్ 7.90-9.00 & 17.00-19.25). **సుమారు విలువ:** రూ. 28329610/-, **బయానా:** రూ. 291700/-

**2. టెండరు నం.** 94-DRM-W-HYB **పని పేరు:** 1) SC-MUE సెక్షన్-(SL)-TRR (P)-15.00 TKM, 2) SC-MUE సెక్షన్ (UP & DN & SL)-TRR (P)- 25.00 Tkm & TRR (P)-21.500 Tkm. **సుమారు విలువ:** రూ. 24581925/-, **బయానా:** రూ. 272900/-

**3. టెండరు నం.** 95-DRM-W-HYB **పని పేరు:** హైదరాబాద్ డివిజన్: గతిశక్తి : అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద FOBల ప్రొవిజన్ యొక్క మెయిన్ పని క్రింద KRNT, SBBJ మరియు GWD వద్ద ప్లాట్‌ఫారం మరియు స్టేషన్స్ (ఫేజ్-III) UW-8 వద్ద హైలెవెల్ ప్లాట్‌ఫారాల విస్తరణ. **సుమారు విలువ:** రూ.67305484/-, **బయానా:** రూ. 486500/-

**డివిజినల్ రైల్వే మేనేజర్, వర్క్స్, హైదరాబాద్**

**ఇ-టెండరు ప్రకటన నం. 15-2023**
**తేది:10/10/2023**

దిగువ పని కొరకు భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతి శక్తి యూనిట్/గుంతకల్ వారు ఇ-టెండరు కోరుతున్నారు. ముగింపు తేది & సమయం: 02-11-2023న 11.00గం.

**1. టెండరు నం.** GSU-GTL-LHS-159-201-39 **పని వివరణ:** SW-(I): రేణిగుంట-గుత్తి సెక్షన్: ఎయిర్ పుషింగ్ విధానం ద్వారా 1x6.00mx3.00m RCC బాక్స్‌గా చల్లావారిపల్లె మరియు తాడిపత్రి స్టేషన్ల మధ్య km 362/2-4 వద్ద LC No. 159 స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. SW-(II): గుత్తి-వాడి సెక్షన్: ఎయిర్ పుషింగ్ విధానం ద్వారా 1x6.00m x 3.00m RCC బాక్స్‌గా ఇసివి-కుప్పగల్ స్టేషన్ల మధ్య km 508/7-8 వద్ద LC No. 201 స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 139906537.23. **బయానా డిపాజిట్:** రూ. 849500.00

**2. టెండరు నం.** GSU-GTL-LHS-207-209-38 **పని వివరణ:** SW-(I): గుత్తి-వాడి సెక్షన్: ఎయిర్ పుషింగ్ విధానం ద్వారా 1x6.00m x 3.00m RCC బాక్స్‌గా ఇరనగల్లు-మంత్రాలయం రోడ్ స్టేషన్ల మధ్య km 529/3-4 వద్ద LC No. 207 స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. SW-(II): గుత్తి-వాడి సెక్షన్: ఎయిర్ పుషింగ్ విధానం ద్వారా 1x6.00m x 3.00m RCC బాక్స్‌గా మంత్రాలయం రోడ్-మట్మరి స్టేషన్ల మధ్య km 538/5-6 వద్ద LC No. 209 స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి ప్రతిపాదిత నిర్మాణం. **ప్రకటిత విలువ:** రూ. 148792216.40. **బయానా డిపాజిట్:** రూ. 894000.00

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.inకి లాగిన్ కాగలరు. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.
**డిప్యూటీ చీఫ్ ఇంజినీర్, గతి శక్తి యూనిట్, గుంతకల్**

**ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నెం. B/E.EGS/11/2023-24**
**తేది:11.10.2023**

దిగువ పనుల కొరకు దిగువ తెలిపిన తేదీన 15:00 గంటల వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

**1. టెండరు నెం.:** B/E.29/I/EGS/29/2023-24, **తేది:** 11-10-2023. **పని పేరు:** BZA డివిజన్: మచిలీపట్నం & నర్సాపూర్-మెయింటెనెన్స్ డిపోలు/షెడ్ యొక్క వాషింగ్/సిక్ లైన్‌లో HOG కోచ్‌ల నిర్వహణ కొరకు 750 ఓల్టుల విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయుట. **పూర్తిచేయు కాలం:** 5 నెలలు, **టెండరు విలువ:** రూ. 4,42,87,976/-, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ. 371400, **టెండరు డాక్యుమెంట్ ధర:** లేదు, **ముగింపు తేది:** 03-11-2023.

1) కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: www.ireps.gov.in దర్శించాల్సిందిగా సూచించబడుతున్నారు.
**డివిజినల్ రైల్వే మేనేజర్, (ఎలక్ట్రికల్), విజయవాడ.**
A1605

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

# జలాల పంపిణీ జాప్యమే ఏపీ టార్గెట్

- అందుకే ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది
- కేంద్రప్రభుత్వం జారీ చేసిన కొత్త మార్గదర్శకాల ప్రకారం విచారణ చేపట్టాలి
- కృష్ణాట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ వాదనలు
- తదుపరి విచారణ నవంబర్ 22కు వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): కృష్ణా జలాల వినియోగానికి సంబంధించిన తాత్కాలిక ఒప్పందాన్ని దీర్ఘకాలంపాటు కొనసాగించాలనే ఉద్దేశంతోనే ఏపీ పదే పదే ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తున్నదని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీ వాదనలను పరిగణనలోకి తీసుకోవద్దని, కేంద్ర ప్రభుత్వం జారీచేసిన కొత్త మార్గదర్శకాల మేరకు వెంటనే విచారణ చేపట్టాలని ట్రిబ్యునల్‌కు విజ్ఞప్తి చేసింది. ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలను కేటాయించాలని గతంలో కేంద్ర ప్రభుత్వం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ, ఆ మార్గదర్శకాలతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదని, అంతర్‌రాష్ట్ర జలవివాదాల చట్టం-1956లోని సెక్షన్ 3 ప్రకారం ఈ అంశంపై విచారణ జరిపే అధికారాన్ని ట్రిబ్యునల్‌కు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చాలాకాలం నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కొత్త మార్గదర్శకాలను జారీచేసింది. వాటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏపీ ప్రభుత్వం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. దీనిపై కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 చైర్మన్ జస్టిస్ బ్రిజేశ్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామ్ మోహన్‌రెడ్డి, జస్టిస్ తలపాత్ర బుధవారం ఢిల్లీలో విచారణ చేపట్టారు. ఏపీ తరపున సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదన వినిపిస్తూ.. కేంద్రం జారీచేసిన కొత్త మార్గదర్శకాలపై తమకు అభ్యంతరాలున్నట్టు తెలిపారు. గోదావరి జలాల వివాదాల ట్రిబ్యునల్ ద్వారా జరగాల్సిన గోదావరి నీటి మళ్లింపు అంశాన్ని కృష్ణా ట్రిబ్యునల్ విచారణలో చేర్చారని, దీనికి సంబంధించి కేంద్రం విడుదల చేసిన గెజిట్‌పై ఇప్పటికే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొత్త గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం విచారణ కొనసాగించవద్దని కోరారు.

### పోరాడి కొత్త మార్గదర్శకాలను సాధించుకున్నాం..

ఏపీ వాదనలపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వాదన వినిపిస్తూ.. సెక్షన్-89 ప్రొసీడింగ్స్ ప్రకారం తుది వాదనలను కొనసాగించడం సరికాదని పేర్కొన్నారు. చాలా కాలంపాటు పోరాడి కేంద్రం నుంచి కొత్త మార్గదర్శకాలను జారీ చేయించుకున్నామని, వాటి ప్రకారం వెంటనే విచారణ ప్రారంభించాలని ట్రిబ్యునల్‌ను కోరారు. 811 టీఎంసీల పంపిణీలో జాప్యం చేసి తాత్కాలిక ఒప్పందాన్ని కొనసాగించాలన్న దురుద్దేశంతో ఏపీ పదే పదే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నదని ధ్వజమెత్తారు. అనంతరం తదుపరి విచారణను నవంబర్ 22, 23 తేదీలకు వాయిదా వేస్తున్నట్టు ట్రిబ్యునల్ చైర్మన్ ప్రకటించారు. అప్పటిలోగా కొత్త మార్గదర్శకాలపై అభ్యంతరాలను తెలియజేయాలని, అందుకు సంబంధించిన కాపీని నవంబర్ 15లోగా తెలంగాణకు అందజేయాలని ఏపీని ఆదేశించిన జస్టిస్ బ్రిజేశ్‌కుమార్.. ఏపీ వాదనలపై అభ్యంతరాలను తెలియజేయాలని తెలంగాణకూ సూచించారు.

## బోథ్ ఎమ్మెల్యే బాపురావ్‌పై చీటింగ్ కేసు

ఎదులాపురం, అక్టోబర్ 18: ఆదిలాబాద్ జిల్లా మావల మండలంలోని బట్టిసావర్గాం పంచాయతీ పరిధిలో రెండు ప్లాట్ల విషయమై బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌పై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ మేరకు బుధవారం ఆదిలాబాద్ టూ టౌన్ సీఐ అశోక్ వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఆదిత్య ఖండేష్కర్‌కు బట్టిసావర్గాం సర్వేనంబర్ 53/2లో రెండు ప్లాట్లను 2012లో ఎమ్మెల్యే బాపురావ్, ఆయన భాగస్వామి సుదర్శన్‌లు అమ్మారు. మళ్లీ ఇదే సర్వేనంబర్ గల భూమిని 2019లో సంతోష్ అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయం ఆదిత్య ఖండేష్కర్‌కు తెలిసింది. దీంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి ఎమ్మెల్యే రాథోడ్ బావురావ్, సుదర్శన్‌లపై 420, 409, 416, 421, 423 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

### ఏపీ దసరా సెలవుల్లో స్వల్ప మార్పులు

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : ఏపీ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవుల్లో స్వల్ప మార్పులు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 24న ఆప్షనల్ హాలిడే బదులు సాధారణ సెలవుగా మార్పు చేసింది. 24న విజయదశమి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకొన్నది. దీంతో ఈ నెల 23, 24న సాధారణ సెలవులు ఉండనున్నాయి.

### రాజమన్నార్ అలంకారంలో శ్రీమలయప్పస్వామి

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజు బుధవారం ఉదయం శ్రీమలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జియ్యంగార్ల గోష్ఠితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవలో తిరుమల పెద జీయర్‌స్వామి, చినజీయర్‌స్వామి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీమహాలక్ష్మీదేవి రూపంలో దుర్గమ్మ

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ) : ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం దుర్గమ్మ శ్రీమహాలక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయంలో విశేష పూజలు, కుంకుమార్చనలకు భక్తులు భారీగా తరలివచ్చారు.

### కాలేజీల్లో చదువకుండానే ఇంటర్ పరీక్షలు రాసే చాన్స్

- నవంబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో చదువకుండా హాజరు మిహాయింపు ద్వారా ఇంటర్ పరీక్షలు రాసే అవకాశాన్ని ఇంటర్‌బోర్డు కల్పించింది. నేరుగా పరీక్ష ఫీజు చెల్లించి ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే అవకాశానిచ్చింది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు రూ.500 ఫీజు చెల్లించి, ఈ నెల 20 నుంచి నవంబర్ 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.200 ఆలస్య రుసుముతో నవంబర్ 30 వరకు అవకాశం ఉన్నది. ఇది ఆర్ట్స్, హ్యూమానిటీస్ గ్రూపులకు మాత్రమే వర్తిస్తుంది. దీంతో అదనపు సబ్జెక్టుగా సెకండ్ లాంగ్వేజ్, బైపీసీ విద్యార్థులు మ్యాథమేటిక్స్‌ను చదివే అవకాశం కల్పించారు.

### బదిలీ టీచర్ల వేతనాల సమస్యలను పరిష్కరించాలి : టీఎస్ యూటీఎఫ్

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): బదిలీ అయిన టీచర్ల వేతనాల చెల్లింపులో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ నేతలు కోరారు. బుధవారం హైదరాబాద్‌లో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించగా, స్పష్టత వచ్చినట్టు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, ప్రధానకార్యదర్శి చావ రవి తెలిపారు. అక్టోబర్‌లో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లు పాత స్కూళ్లో సెప్టెంబర్ 30 వరకే ఎల్‌పీసీ తీసుకొని, మళ్లీ అక్టోబర్ 1 నుంచి రిలీవ్ అయిన వరకు నాన్ విత్‌డ్రాల్ సర్టిఫికెట్ పొందాలని సూచించారు. అక్టోబర్ 1 నుంచి బదిలీ అయిన స్కూల్ నుంచి జీతాలను క్లెయిమ్ చేసుకోవచ్చని వివరించారు.

### వ్యవసాయ, వ్యయసాయేతర రంగాల్లో ఉచిత శిక్షణ

హిమాయత్‌నగర్, అక్టోబర్18: వ్యవసాయ, వ్యయసాయేతర రంగాల్లో యువతీ, యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సెంటర్ ఫర్ ఆంత్రోప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (సీఈడీ) నోడల్ అధికారి విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల పెంపకం, పోషణ, అగ్రి వ్యాపారంపై 45 రోజులపాటు హైదరాబాద్ కూకట్‌పల్లిలోని సీఈడీ సంస్థలో ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని వెల్లడించారు. అభ్యర్థులు వ్యవసాయ అనుబంధ డిప్లొమా, డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తి చేసి, తెలంగాణకు చెందిన వారై ఉండాలని సూచించారు. ఇంటర్వ్యూ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు భోజన సదుపాయం కల్పిస్తామని చెప్పారు. వివరాలకు 7036666421/422/424 నంబర్లను సంప్రదించాలని కోరారు.

### జర్నలిస్టు సౌమ్య హత్య కేసులో ఐదుగురు దోషులు

- దాదాపు 15 ఏండ్ల తర్వాత వెలువడిన తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: దాదాపు 15 ఏండ్ల కిందట జరిగిన టీవీ జర్నలిస్టు సౌమ్య విశ్వనాథన్ హత్య కేసులో ఢిల్లీ కోర్టు తీర్పునిచ్చింది. ఐదుగురుని దోషులుగా ప్రకటించింది. వీరికి ఈ నెల 26న శిక్షలు ఖరారు చేయనున్నది. 2008 సెప్టెంబర్ 30న సౌమ్య విశ్వనాథన్ ఆఫీసు నుంచి ఇంటికి కారులో వస్తుండగా హత్య జరిగింది. దొంగతనం చేయడానికే ఈ హత్య చేసినట్టు అప్పట్లో పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. విచారణ జరిపిన కోర్టు తాజాగా వీరిని దోషులుగా ప్రకటించింది.

# అంతరిక్షంలో ట్రాఫిక్‌జామ్!

- శాటిలైట్లతో నిండిపోయిన లో ఎర్త్ ఆర్బిట్
- త్వరలో 10 లక్షలు దాటనున్న ఉపగ్రహాలు
- శాటిలైట్లు ఢీకొనే ప్రమాదం ఉందన్న నిపుణులు
- కాంతి కాలుష్యం పెరుగొచ్చని ఆందోళన

ఒట్టావా, అక్టోబర్ 18: రానున్న కాలంలో దేశాలు, కంపెనీల మధ్య అంతరిక్ష పోరు తప్పదా? లక్షల కొద్దీ ప్రయోగిస్తున్న శాటిలైట్లతో మానవులకు ప్రమాదం ఉన్నదా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తున్నది. లక్షల శాటిలైట్ల కారణంగా అంతరిక్షంలో కాంతి కాలుష్యం సంభవిస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దేశాల మధ్య అంతరిక్ష ఘర్షణలు జరుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. అదే సమయంలో అంతరిక్షంలో లక్షల కొద్దీ శాటిలైట్ల కారణంగా ట్రాఫిక్ పెరిగి ఉపగ్రహాలు ఢీకొనే పరిస్థితులు తలెత్తవచ్చని వారు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా పరిశోధకులు వెల్లడించారు.

**115 రెట్లు అధికం...**

ఇప్పటికే అంతరిక్షంలో ప్రయోగాలు చేసేందుకు వివిధ దేశాలు, ప్రైవేటు కంపెనీలు పోటీ పడుతున్నాయి. ఏటా వేల సంఖ్యలో ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నాయి. వీటిలో కమ్యూనికేషన్ శాటిలైట్లే అధికం. లో ఎర్త్ ఆర్బిట్ (దిగువ భూ కక్ష్య) శాటిలైట్లతో నిండిపోయింది. త్వరలో ఈ సంఖ్య పది లక్షలను మించిపోయే అవకాశం ఉందని పరిశోధకులు తెలిపారు. ప్రస్తుతం లో ఎర్త్ ఆర్బిట్‌లో ఉన్న శాటిలైట్ల కంటే ఇది 115 రెట్లు ఎక్కువ కావడం గమనార్హం.

**సంధ్య** 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.15,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శాంతి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.30 | అర్జున్ - కూకట్‌పల్లి 7.30, 11.00,2.30,6.00,9.30 | మెగా - బిల్‌సుఖ్‌నగర్ 7.30, 11.00,2.30,6.00,9.30 | SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.00AM,6.00PM

AMB ఎఎంబి - గచ్చిబౌలి 8.50,9.00,9.15, 11.55 3.35,3.55, 6.35,6.50,7.05,10.00,10.20

AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 8.30,10.00 12.15,3.10,3.45,6.50,7.00,9.55,10.20

ASIAN CINEPRIDE లక్ష్మీ కళ - మూసాపేట్ 8.00,11.15,2.30,6.15,9.30

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 8.00,2.15,9.15PM

PRASAD'S ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00,8.00 8.00,8.00,9.30,11.15,11.45, 2.30,5.15,8.10,11.25,11.30

PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 9.50,12.35,1.15,3.50,7.35,11.10

INOX అశోక - వై.జంక్షన్ 8.40 12.00,1.00,3.30,7.10,10.50

ఎం.జె.ఆర్ - నారపల్లి 10.00,1.20,4.25,7.35,10.15

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.30,1.05,7.35,11.10PM

PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 9.35,1.10,4.30,7.35,11.10

మీరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 9.30, 12.40,1.40,4.20,7.30,11.10

GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 9.15,12.45,4.15,7.00,10.30

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.05 12.25,1.10,4.00,7.35,11.10

Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 9.45,12.40,4.15,4.25,7.20,10.55

మీరజ్ - ఐడిపిఎల్ 9.30, 12.40,1.40,4.20,7.30,11.10

ఏషియన్ రాధిక - కాప్రా 9.50,1.10,4.25,7.15,10.25

PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,12.05,1.10,4.30,7.35,11.10

Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 9.45,12.50,1.05,4.25,7.20,10.55

మీరజ్ - చందానగర్ 9.30, 12.40,1.40,4.20,7.30,11.10

సినీప్లానెట్ - కొంపల్లి 9.50,1.20,4.20,4.40, 7.35,10.45PM

PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 9.50,12.25,1.20,4.00, 4.30,7.15,7.35,11.10

Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 9.45,12.40,1.05,4.25,7.20,10.55

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.40,12.50,7.40,10.40

విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 9.30,12.40,4.00,7.25,10.50

PVR గలేరియా - పంజాగుట్ట 10.00,11.00,12.15,1.10, 4.30,7.35,11.00PM

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.45,12.40,3.55,7.20,10.55,11.15

లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.40,12.50,7.40,10.40

టివోలి - సికింద్రాబాద్ 9.30,12.50,7.30,10.50

PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.15 12.35,1.50,4.00,7.35,11.00

Cinépolis సుధ - శాలిబండ 9.30,12.40,4.00,7.40,11.15

ఎఎంఆర్ - మౌలాలి 9.00,10.30,12.30,3.00 ,4.00,7.30,8.00,11.00

శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ 8.00,11.00,6.15,9.15

PVR మూసారంబాగ్ 10.00 12.00,1.10,4.30,7.35,11.00

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.00,12.40,3.30,4.15,7.10,10.50

INOX బి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 8.30 9.50,12.00,3.40,7.20,10.30,11.00

PLATINUM అమీర్‌పేట్ 9.00,12.45 3.30,7.15,9.30,10.15PM

ఎంక్యూబ్ - అత్తాపూర్ 9.50,1.30,4.35,7.20,10.30

షా కాంప్లెక్స్ - చింతల్ 8.00,11.15,6.30,9.30

PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.35,1.10,4.30,7.35,11.10

INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 8.50,12.15,6.50,10.30

సినీ స్క్వేర్ - ఉప్పల్ 9.50,10.00,1.00,1.30,4.10, 4.25,7.15,7.30,10.25

ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.00,9.30,1.00,4.00, 7.30,10.30,11.15PM

PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,12.25,1.00,4.00,7.35,11.10

INOX సత్వనెక్లిస్ - కవాడిగూడ 9.00 10.00,12.15,3.25,4.30,7.10,10.50

రాజధాని 70 - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 8.00,11.00,6.15,9.15
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,9.30
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 7.30,11.00,2.45,6.00,9315
జ్యోతి 70 - ఆర్.సి.పురం 10.45,2.15,5.45,9.15
అలంకార్ - లంగర్‌హౌస్ 7.15,11.00,2.45,9.00
రంగ 70 - జీడిమెట్ల 10.45,2.15,5.45,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.00,2.30,6.15,9.45
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి 70 - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

**వరంగల్ జిల్లా**
పివిఆర్ యస్2 - వరంగల్
జెమిని కాంప్లెక్స్ ఎ/సి - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
ఏషియన్ అశోక - హన్మకొండ
శాంభవి ఎ/సి - కాజీపేట్
స్వర్ణకళామందిర్ - జనగాం
ఏషియన్ మొకుంద - మహబూబాబాద్
కాకతీయ ఎ/సి - పరకాల
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
అశ్వని 70 ఎ/సి - తొర్రూర్
బాలాజీ ఎ/సి - ములుగు
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
లక్ష్మీశ్రీనివాస - ఎల్.ఘన్‌పూర్

**ఖమ్మం జిల్లా**
శ్రీనివాస 70 ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
వెంకటేశ్వర ఎ/సి - పాల్వంచ
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ 70 ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
సీతారామ - మణుగూర్
జగదాంబ ఎ/సి - వెంకటాపురం
రుంచి 70 ఎ/సి - కారేపల్లి

**నిజామాబాద్ జిల్లా**
దేవి 70 ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి
పివిఆర్ జెఆర్ మాల్ - ఆర్మూర్
బృందావన్ ఎ/సి - ఆర్మూర్
వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ
కృష్ణ 70 ఎ/సి - నందిపేట్
రామ్‌ప్రతాప్ - నాగిరెడ్డిపేట్

**కరీంనగర్ జిల్లా**
శివ 70 ఎ/సి - కరీంనగర్
ఏషియన్ ముక్త2 - కరీంనగ